క్లుప్తంగా

హాస్టల్స్‌ను కొనసాగించాలి



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ హాస్టల్స్‌ను యథావిధిగా కొనసాగించాలని, విద్యార్థుల నుంచి ఎలాంటి మెస్ ఫీజులను వసూలు చేయవద్దని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. తెయూ క్యాంపస్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు అన్ని రకాల పుస్తకాలు, సౌకర్యాలు కల్పించాలని కోరారు. నాయకులు ప్రిన్స్, దేవిక, శివసాయి, రాజు పాల్గొన్నారు.

ఘనంగా మేడే ఉత్సవాలు



సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామంలో ఐఎఫ్‌టీయూ, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో గురువారం మేడే వారోత్సవాలను వేర్వేరుగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఎర్ర జెండా ఎగురవేశారు. నాయకులు రమేష్, కారల్‌మార్క్స్, దామోదర్, లింబాద్రి, రమ, కిషోర్, రాములు, రమేష్, పుష్పలత, ప్రదీప్, మనోజ్,రాజేశ్వర్, లావణ్య, లత, భూమేష్, గులాం హుస్సేన్, శివరాజ్, కృష్ణ, నర్సాగౌడ్, రాములు, కిషన్, హీరాబాయి, బొర్రవ్వ, లింబయ్య, నర్సవ్వ, బుచ్చన్న, ఉన్నారు.

ఉపాధి పనుల పరిశీలన



ఇందల్వాయి: మండలంలోని చంద్రాయన్‌పల్లిలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను డిప్యూటీ కమిషనర్ వెస్లీ, డీఆర్డీవో సాయాగౌడ్‌తో కలిసి గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. వేసవిలో ఉపాధి కూలీలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏమైనా సమస్యలు ఎదురైతే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కూలీలందరికీ సకాలంలో డబ్బులు అందేలా చూడాలని, సిబ్బందికి సూచించారు. ఎంపీడీవో అనంతరావు, ఏపీవో పోశెట్టి, టీఏ మోతీరామ్ పాల్గొన్నారు.

నేటి నుంచి సభ్యత్వ నమోదు



నిజామాబాద్‌నాగారం: తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నేటి నుంచి 30వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని జిల్లా కార్యాలయంలో గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభ్యత్వం తీసుకోవాలి అనుకునేవారు ఎమ్మెస్సీ సైకాలజీ లేదా ఎమ్మే సైకాలజీ లేదా పీజీ డిప్లమా ఇన్ కౌన్సిలింగ్ గైడెన్స్ పూర్తి చేసిన వారు అర్హులు అన్నారు. ఆసక్తిగల వారు 9849230134, 9948297332ను సంప్రదించాలన్నారు. సాయికుమార్, వంగ శ్రీహరి, నరేందర్, వెంకటేశ్వరరావు,రవీందర్ ఉన్నారు.

బీజేపీని గద్దెదించుదాం



నిజామాబాద్‌నాగారం: హిందూ యువకులను రాజకీయాల తొత్తులుగా వాడుకుంటున్న బీజేపీని గద్దెదించుదామని స్వతంత్ర ఎంపీ అభ్యర్థి పాలమూరు సాయి నిఖిల్ అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆయన మాట్లాడారు. గత ఐదేళ్లలో ఎంపీ అర్వింద్ చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి లోకల్ కాదన్నారు. బీఆర్‌ఎస్ బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఓయూపై వదంతులు నమ్మొద్దు



తెయూ(డిచ్‌పల్లి): ఉస్మానియా యూనివర్సిటీపై గత కొన్ని రోజులుగా వస్తున్న వదంతులు నమ్మవద్దని తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్‌యూఐ ఉపాధ్యక్షుడు బానోత్ సాగర్‌నాయక్ పేర్కొన్నారు. తెయూలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓయూలో తాగునీరు, కరెంట్ సమస్య లేదన్నారు. వీసీ సైతం హాస్టల్స్, మెస్ తెరిచి ఉంటాయని సర్క్యులర్ ఇచ్చారని పేర్కొన్నారు. నాయకులు సందీప్, లింగస్వామి, చందర్, సంజయ్, వినోద్, రాజేష్ పాల్గొన్నారు.

రూ. 1 నల్లా కనెక్షన్లు పక్కదారి

- నగరంలోని వ్యాపార, వాణిజ్య సంస్థల్లో యథేచ్ఛగా ఏర్పాటు
- పర్యవేక్షించని అధికారులు



కార్పొరేషన్ రిపోర్ట్

నిజామాబాద్‌నాగారం: ప్రభుత్వం పేదల కోసం రూ.1కే నల్లా కనెక్షన్ పథకం అందిస్తుండగా, అధికారుల నిర్లక్ష్యం కారణంగా పక్కదారి పడుతోంది. నగరంలోని వ్యాపార వాణిజ్య సంస్థల్లోనూ రూ.1 నల్లా కనెక్షన్లు ఇవ్వడంతో మున్సిపల్ ఆదాయానికి గండిపడుతోంది. అధికారులు అక్రమంగా నల్లా కనెక్షన్లు అందిస్తూ, తమ జేబులు నింపుకుంటున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

ఇది పరిస్థితి..

నగరంలో 60 డివిజన్లు ఉండగా అధికారికంగా మంచినీటి కుళాయి కనెక్షన్లు 25వేలు ఉన్నాయి. అనధికారికంగా మరో 20వేల కనెక్షన్ల వరకు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు పేదలకు తెల్లరేషన్‌కార్డు ఉన్న వారికి 1 రూపాయికే నల్ల కనెక్షన్ ఇవ్వాలి. తెల్ల రేషన్‌కార్డు లేకుంటే రూ. 7వేల ఫీజు వసూలు చేయాలి. అలాగే కమర్షియల్ అయితే (వ్యాపార వాణిజ్య సంస్థలు) రూ. 50వేల నుంచి రూ. 1లక్షా 50వేలకు పైగా ఫీజుతో పాటు అదనపు ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. కానీ కొంతమంది ఇంజనీరింగ్ సెక్షన్‌లో అధికారులు, సిబ్బంది కొన్నేళ్లుగా గృహాలకు ఇచ్చే అనుమతి కాస్త కమర్షియల్ వాటిని ఇస్తూ, తమ జేబులు నింపుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో నగరంలో అక్రమ కనెక్షన్లు పెరిగిపోతూనే ఉన్నాయి. అయినా పర్యవేక్షణ చేయాల్సిన పైస్థాయి అధికారులు ఎవరికి వారు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

మున్సిపల్ ఆదాయానికి గండి..

నగరంలో మరోరకం దందాకు కూడా మున్సిపల్ సిబ్బంది తెరతీశారు. నగరంలో సుమారుగా 3వేలకు పైగా వ్యాపార వాణిజ్య సంస్థలున్నాయి. హోటళ్లు, ఆస్పత్రులు, దుకాణాలు, కళాశాలలు ఇలాంటివన్నీ కమర్షియల్ కిందకి వస్తాయి. అయితే వ్యాపార సంస్థలకు నీటి కనెక్షన్ అంటే హాఫ్ ఇంచ్‌కు రూ. 50వేలు, మూడో వంతు రూ. 90వేలు, ఒక్క ఇంచ్‌కు రూ. 1లక్ష 50వేల ఫీజు డిపాజిట్ చేయాలి. ఇంత డిపాజిట్ చేయకుండా ఇంటి కుళాయి పేరుతో కనెక్షన్ తీసుకొని దానిని కమర్షియల్‌గా వాడుకుంటున్నారు. దీంతో మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. అయినా క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో కూడా పర్యవేక్షణ చేయని స్థితిలో ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో ఒక్కసారి పరిశీలన చేపడితే అక్రమ నీటి కుళాయిల లెక్క బయటకు రావడంతోపాటు మున్సిపల్‌కు ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

రైతులకు ఆగస్టు 15లోపే రుణమాఫీ

- క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తాం
- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

ఖలీల్‌వాడి: రైతులకు ఆగస్టు 15 లోపే రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని విజయ్ కిసాన్ మున్నూరుకాపు సంఘ భవనంలో గురువారం ఆయన మున్నూరుకాపు సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. 2004లో ఉన్న మద్దతు ధర రూ.450 నుంచి 2014 వరకు రూ. 1350కి మూడు రేట్లు పెంచామన్నారు. బీజేపీ పదేళ్ల పాలన కాలంలో రూ.1350 నుంచి రూ. 2200 మాత్రమే కనీసం రెట్టింపు కూడా చేయలేదన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పిన మోదీ, ఎరువుల ధరలు పెంచి పెట్టుబడి రెట్టింపు చేశారన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడంతో రైతులపై తీవ్ర భారం పడుతుందన్నారు. ఎంపీగా కవిత గెలిచిన తర్వాత ప్రైవేట్ రంగంలో నడుస్తున్న చక్కర కర్మాగాలను పూర్తిగా మూసివేశారన్నారు. ప్రతి ఒక్కరూ తనకు మద్దతు తెలిపి ఎంపీగా గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీలు ఐక్యంగా ఉండాలని, బీజేపీ అధికారంలోకి వస్తే బీసీల రిజర్వేషన్లు తొలగించే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. మోదీ నల్ల చట్టాలు తీసుకువచ్చి రైతులను ఇబ్బందులకు గురి చేశారని, ఐక్యంగా రైతులందరూ పోరాటం చేస్తే వెనక్కి తగ్గారని గుర్తు చేశారు. డీసీసీ అధ్యక్షులు, రాష్ట్ర కోఆపరేటివ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశవేణు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి



మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నిజామాబాద్ రూరల్: ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తెలిపారు. కంఠేశ్వర్ బైపాస్ వద్ద గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం రూరల్ మండల ముఖ్య కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ కార్యకర్తలు అనుసరించాల్సిన వ్యూహం గురించి ఎమ్మెల్యే వివరించారు. నియోజక వర్గంలో ప్రతి బూత్‌కు ఐదుగురి సభ్యులను ఎంపిక చేసి 20 బూత్‌లపై మళ్లీ ఐదుగురిని పర్యవేక్షణ చేసేవిధంగా రూపకల్పన చేసినట్లు వివరించారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గెలువబోతుందని ధీమా వ్యక్తం చేశారు. కిసాన్ కేత్ జిల్లా అధ్యక్ష్యుడు ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలికేట్ చంద్రశేఖర్‌గౌడ్, నాయకులు గడీల రాములు, భాస్కర్‌రెడ్డి, కంచెట్టి గంగాధర్, సాయారెడ్డి, అగ్గు బోజన్న, కుమార్‌రెడ్డి, ఎల్లయ్య, సాయారెడ్డి, అమృతాపూర్ గంగాధర్, నవీన్ గౌడ్, చిన్నరెడ్డి, బాల్‌రాజ్, రవి పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్ మండలంలోని సారంగాపూర్ గ్రామంలో రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ప్రచారం నిర్వహించారు. పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. నాయకులు నగేష్, జిలాని, శ్రీనివాస్, జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

దేశ అభివృద్ధి, సంక్షేమమే మోదీ లక్ష్యం

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



నగరంలో ప్రచారం నిర్వహిస్తున్న ధన్‌పాల్

సుభాష్‌నగర్: దేశాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్లడం, అట్టడుగు వర్గాలకు రాజ్యాంగ ఫలాలు, సంక్షేమ పథకాలు అందాలన్నదే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. మహాజన్ సంపర్క్‌లో భాగంగా 15వ డివిజన్ అర్సపల్లిలో గురువారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ యువత కోసం ప్రపంచస్థాయి విద్యాసంస్థలు ఐఐటీ, ఏఐఐఎంఎస్ తీసుకొచ్చారని తెలిపారు. బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే ఐదేళ్లపాటు ఉచిత రేషన్ అందజేస్తారని, 400 ఎంపీ సీట్లు బీజేపీకి వస్తే మన దేశ ఆర్థిక వ్యవస్థను మోదీ మూడో స్థానానికి తీసుకెళ్తారని తెలిపారు. నాయకులు రమేష్, నవీన్, సత్యనారాయణ, పరుశరామ్, జగన్, చేగంటి గంగాధర్, నర్సయ్య, సాయిలు, సత్యనారాయణ, ఈట రాజన్న పాల్గొన్నారు.

తెయూ లైబ్రరీలో కంప్యూటర్ సౌకర్యం కల్పించాలి



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ గ్రంథాలయంలో ఆన్‌లైన్ పరీక్షల సన్నద్ధత కోసం కంప్యూటర్ సౌకర్యం కల్పించాలని వర్సిటీ గిరిజన శక్తి విద్యార్థి సంఘం నాయకులు కోరారు. ఈమేరకు గురువారం వారు రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సమస్యలను తెయూ ఇన్‌చార్జి వీసీ, రిజిస్ట్రార్ దృష్టికి తీసుకెళ్తానని చైర్మన్ హామీ ఇచ్చారు. నాయకులు శ్రీను రాథోడ్, సాగర్ నాయక్, రాజు, కార్తీక్, శ్రీహరి, నవీన్, చందర్ రాథోడ్, లింగస్వామి పాల్గొన్నారు.

పొలిటికల్ కార్నర్ — ప్రచార పర్వం

జోరుగా బీజేపీ శ్రేణుల ప్రచారం



సిరికొండ: మండలంలోని కొండాపూర్ గ్రామంలో గురువారం బీజేపీ శ్రేణులు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీ ఎంపీగా అర్వింద్‌ను గెలిపించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నాయకులు నక్క రాజేశ్వర్, శ్రీనివాస్, రామస్వామి, గోవింద్, లింబాద్రి, గోపి, రాజేందర్, దేశ్య పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్



సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్, చిన్నవాల్గోట్, పోత్నూర్, సర్వల్లి తండాల్లో గురువారం కాంగ్రెస్ నేతలు ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే ఉపాధిహామీ పనుల వద్దకు వెళ్లి పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. నాయకులు బాకారం రవి, ఎర్రన్న, గంగాధర్, గాదారి నర్సారెడ్డి, రాంరెడ్డి, మహిపాల్, రమేష్ పాల్గొన్నారు.

ఇంటింటికీ బీఆర్‌ఎస్..

నిజామాబాద్‌నాగారం: నగరంలో గురువారం బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డికి మద్దతుగా అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా ఇంటింటికీ బీఆర్‌ఎస్ ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. మేయర్ నీతూకిరణ్, శేఖర్, సదానంద్, ప్రభాకర్‌రెడ్డి, సిర్పరాజు, సుజిత్‌సింగ్, సత్యప్రకాశ్ పాల్గొన్నారు.



జక్రాన్‌పల్లి: మండలంలోని గన్యతండా, బాలానగర్, మాదాపూర్, సికింద్రాపూర్, పుప్పాలపల్లి గ్రామాల్లో గురువారం బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు కుంచాల రాజు, చింత మహేష్, అప్పాల అరుణ్, తలారి గంగాధర్, రంగ్యానాయక్ పాల్గొన్నారు.



ధర్పల్లి: మండల కేంద్రంలో పాటు మద్దుల్‌లో గురువారం బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలిపించాలని కోరారు . ఎంపీపీ సారిక హనుమంతు రెడ్డి, నాయకులు చిన్నారెడ్డి, మాజీద్, నజీర్, గంగాధర్, బన్నీ పాల్గొన్నారు.

సిరికొండ: మండలంలోని ముషీర్‌నగర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి బీఆర్‌ఎస్ శ్రేణులు గురువారం ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. వైస్ ఎంపీపీ రాజన్న, రాజేందర్, లస్కర్, రాజు, గంగాధర్, శంకర్ పాల్గొన్నారు.

మాజీ మేయర్ తేనీటి విందు



సాక్షి ప్రతినిధి, నిజామాబాద్: నిజామాబాద్ మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం గురువారం తన ఇంట్లో కాంగ్రెస్ ముఖ్య నాయకులకు అల్పాహారం, తేనీటి విందు ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, కేశ వేణు, బాడ్సి శేఖర్‌గౌడ్, గడుగు గంగాధర్, ముప్ప గంగారెడ్డి, నరాల రత్నాకర్, అంతిరెడ్డి రాజిరెడ్డి పాల్గొన్నారు.

టీచర్లకు సౌకర్యాలు కల్పించాలి



నిజామాబాద్‌అర్బన్: ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉపాధ్యాయులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయుఎస్) నాయకులు కోరారు. ఈమేరకు వారు గురువారం కలెక్టరేట్ ఏవో ప్రశాంత్‌కు వినతిపత్రం అందజేశారు. సంఘ ప్రతినిధులు పరళి కృష్ణవేణి, బట్టు బద్రీనాథ్, సల్లూరు కిషన్, లోకిని గంగాధర్ ఉన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

నిజామాబాద్‌నాగారం: నగరంలోని రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ వద్ద గురువారం విద్యుత్ భద్రత వారోత్సవాల్లో భాగంగా పోస్టర్లను శాఖ సిబ్బంది ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఏడీఈ టౌన్-2 తోట రాజశేఖర్ మాట్లాడుతూ.. విద్యుత్ వినియోగంలో వినియోగదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు తెలిపారు. రెడ్‌క్రాస్ చైర్మన్ బుస్సా ఆంజనేయులు, సభ్యులు రవీందర్, సూర్యనారాయణ, సాల్మన్ రాజ్, హనుమంతరావు, రామకృష్ణ, విద్యుత్ సిబ్బంది సయ్యద్ గౌస్, శ్రీనివాస్, ఈశ్వర్, రవి సంజీవ్ పాల్గొన్నారు.

డిచ్‌పల్లి మండలంలో..

డిచ్‌పల్లి: మండల కేంద్రంలో డిచ్‌పల్లి డివిజన్ ట్రాన్స్‌కో ఏడీఈ గుండం శ్రీనివాస్ విద్యుత్ భద్రత వారోత్సవాల్లో భాగంగా పోస్టర్లను ఆవిష్కరించారు. డిచ్‌పల్లి ఏఈ సాయిలు, లైన్‌మెన్లు, జేఏల్ఎంలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న విద్యుత్‌శాఖ అధికారులు

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ



ఎమ్మెల్యే భూపతిరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

ఖలీల్‌వాడి: నిజామాబాద్ మొదటి ఎమ్మెల్యే నరాల హరినారాయణ మనుమడు హరీస్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. నగరంలో గురువారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో మున్నూరుకాపుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన కాంగ్రెస్‌లో చేరారు. నగర అధ్యక్షులు కేశవేణు, నరాల రత్నాకర్, గడుగు గంగాధర్ తదితరులు ఉన్నారు.

మోపాల్: మండలంలోని నర్సింగ్‌పల్లి గ్రామానికి చెందిన గంగపుత్రులు గురువారం కాంగ్రెస్‌లో చేరారు.రూరల్‌ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి, కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యేను వారు సన్మానించారు. కాంగ్రెస్ ఫిషర్‌మెన్ జిల్లా అధ్యక్షుడు బోర్గాం శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు నరహరి, ఎంపీటీసీ రాములు, సాయిలు ఉన్నారు.

సిరికొండ: తూంపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏశాల మహేందర్‌తో పాటు పలువురు పార్టీ శ్రేణులు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వెల్మ భాస్కర్‌రెడ్డి, గడీల రాములు, మాన్‌సింగ్, రాజేశ్వర్‌గౌడ్, లక్ష్మణ్, వినోద్, లక్ష్మణ్‌గౌడ్, బాలరాజు, లింగం, సంగ్లు, శివాజీ, భూమాగౌడ్ పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	71,600	వెండి (కిలో)	84,000
22 క్యారెట్స్	66,045	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	40	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	70	100
బీరకాయ	40	70	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	30	50
బీర్నిసుకాయ	30	60	గోబిగడ్డ	40	60
కాకరకాయ	50	70	గోబిపువ్వు	35	60
వంకాయ	25	50	బీట్‌రూట్	20	40
పాలకూర	35	60	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	35	50	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80			

- సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సుడ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు)-1.30, 4.30,7.30,10.30
స్క్రీన్-2	బాక్(తెలుగు)-10.40,10.35 మంజుమ్మల్ బాయ్స్(తెలుగు)-1.40 శబరి(తెలుగు)-7.25
స్క్రీన్-3	శబరి(తెలుగు)-10.40 ప్రసన్నవదనం(తెలుగు)-1.30,10.40 బాక్(తెలుగు)- 4.35,7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఆ ఒక్కటీ అడక్కు(తెలుగు)-1.35, 7.45 - టిల్లు స్క్వేర్(తెలుగు)-4.30 బాక్(తెలుగు)-10.40
స్క్రీన్-2	ది ఫల్ గై(ఇంగ్లీష్) -11.00, 1.50,7.20,10.10
	గాడ్జిల్లా ఎక్స్ కాంగ్(3డీ-తెలుగు)-4.40
స్క్రీన్-3	ప్రసన్నవదనం -1.10,4.15, 10.10 శబరి(తెలుగు)-7.20
స్క్రీన్ -4	బాక్(తెలుగు)-1.10 మంజుమ్మల్‌బాయ్స్ (తెలుగు)-4.20,7.35,10.30
దేవి	టిల్లు స్క్వేర్ (తెలుగు)
నటరాజ్	బాక్ తెలుగు)
లలితామహల్	వకీల్‌సాబ్(తెలుగు)
విజయ్	ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు)

సంక్షిప్తం

గుడితండాలో వైద్యశిబిరం

మోపాల్: మండలంలోని గుడి తండాలో గురువారం ముదక్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సహకారంతో సూర్య ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు రోగులను పరీక్షించి, మందులు పంపిణీ చేశారు. వైద్యులు అలేఖ్య, సంతోష్ కుమార్, నజీమ్ అహ్మద్ ఖాన్, శ్రీకాంత్, ఆరోగ్య సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

సిరికొండ: మండల కేంద్రంలో గురువారం మండల దివ్యాంగుల యూనియన్‌ను ఏర్పాటు చేశారు. నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రౌండ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా రాజశ్రీ, కార్యదర్శిగా లింగం, సహాయ కార్యదర్శిగా విజయ్, కోశాధికారిగా బోయిడి మంజుల ఎన్నికయ్యారు. సభ్యులు పోతన్న, అరుణజ్యోతి, సఫియబేగం, అంబర్‌లాల్,ఆంజనేయులు,ప్రశాంత్,అమర్‌నాథ్ ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని రెడ్‌క్రాస్ సొసైటీ ఆవరణలో గురువారం చలివేంద్రాన్ని రెడ్‌క్రాస్ చైర్మన్ బుస్సా ఆంజనేయులు ప్రారంభించారు. సభ్యులు తోట రాజశేఖర్, కరిపే రవీందర్, అరుణ్‌బాబు, సూర్య నారాయణ, వెంకటకృష్ణ, సోలామన్, శ్రీనివాస్‌రావు, హన్మంతురావు, రామకృష్ణ పాల్గొన్నారు

ఘనంగా కళాశాల వార్షికోత్సవం



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో గురువారం వాగ్దేవి కళాశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ సుజన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. సిబ్బంది వేణుగోపాల్, రవీందర్, దత్తు పాల్గొన్నారు.

12న ప్రతిభ పురస్కారాల ప్రదానం

నిజామాబాద్‌నాగారం: ఇటీవల వెలువడిన ఎస్సెస్సీ, ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన గంగపుత్ర (గూండ్ల/ బెస్త) విద్యార్థులకు ఈనెల 12న ప్రతిభ పురస్కారాలు అందజేయనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు నీలిరాంచందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సెస్సీలో 9 జీపీఏ పైన వచ్చినవారు, ఇంటర్‌లో 900 మార్కులపైగా సాధించిన విద్యార్థులు అర్హులన్నారు. ఆసక్తిగల వారు 94905 11114ను సంప్రదించాలని లేదా డా నీలి రామచందర్, కవిత పిల్లల ఆస్పత్రిలో ఈనెల 9లోపు దరఖాస్తులు అందజేయాలన్నారు.

నూతన వేతన ఒప్పందం చేయాలి

ఖలీల్‌వాడి: బీడీ కార్మికులందరికీ పెరిగిన ధరలకు అనుగుణంగా నూతన వేతన ఒప్పందం చేసి, అమలు చేయాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు గురువారం బీడీ కంపెనీ యజమానుల సంఘం అధ్యక్షుడు హెచ్‌పీ ప్రకాష్ ఉపాధ్యాయ, ప్రధాన కార్యదర్శి ధర్మేందర్ గాంధీలకు వినతిపత్రం అందించారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ, నరేందర్, రాజన్న, రాజేశ్వర్, వెంకన్న, రాంప్రసాద్ పాల్గొన్నారు.